సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4 మంగళవారం 9 జూన్ 2026

# నాటి చీకట్లకు నేడు వెలుగులు..!!



..... ప్రజల కష్టాలే మా అజెండా..!!.... ఆగిన పనులకు సత్యన్న జీవం..!!

.... నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే దిశగా మరో కీలక అడుగు

...రూ.3.50 కోట్ల వ్యయంతో 33/11 కె.వి విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభం.

....గతంలో నిలిచిన పనులకు జీవం పోస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం.

....రాజకీయాలకు కాదు.. అభివృద్ధికే మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

...విద్యుత్ సమస్యల నుంచి శాశ్వత విముక్తి..”రాజకీయాలు ఎన్నికల సమయంలోనే.

....7,500 మంది లబ్ధిదారులకు నిరంతర విద్యుత్.. ధర్మవరంలో మరో అభివృద్ధి మైలురాయి.

.... సబ్ స్టేషన్ ప్రారంభించిన...మంత్రి సత్యకుమార్ యాదవ్,

....పాల్గొన్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.



**ధర్మవరం, జూన్ 08 సీమ వార్త**

ధర్మవరం పట్టణం 28వ వార్డు ఎల్-1 (గ్రా1) కాలనీలో రూ.3.50 కోట్ల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ధర్మవరం పట్టణ శివారు ప్రాంతాలైన ఇందిరమ్మ కాలనీ, ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4, వైఎస్సార్ కాలనీల ప్రజలు గత పదిహేనేళ్లుగా తీవ్ర లో-వోల్టేజ్ సమస్యలు, తరచూ విద్యుత్ అంతరాయాలతో తీవ్ర ఇబ్బందులు - మిగతా3లో

# ఎదురు చూపులకు ఆశలు .... త్వరలో హౌసింగ్, పెన్షన్లు..!!

....723 మంది లబ్ధిదారులకు పొజిషన్ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి సవితలి

....ప్రజాదర్బార్ లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత.లి





**పరిగి జూన్ 8 సీమ వార్త**



ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి సవిత పేర్కొన్నారు. పరిగి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు పారదర్శకంగా అందేలా కృషి చేస్తున్నామని, ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికీ హౌసింగ్ పథకం కింద ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల నుంచి అందిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 723 మంది లబ్ధిదారులకు ఇంటి పొజిషన్ పత్రాలను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, సాగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పెన్నా లో పగలే.... శ్యాండ్‌కు బ్యాండ్..!!

....ఇసుక ను తోడే(ళ్లు)స్తున్నారు.... పట్టుకొంటూన్నారు వదిలేస్తున్నారు.

....కట్టుకున్నోడు సంపాదిస్తున్నాడు....జిల్లా యస్పి ఆదేశాలు బేకాతార్.

....రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ ఆదేశాలు ఉల్లంగిస్తున్న ట్రాక్టర్ యాజమాన్యం.

....ఏ ఒక్కరికి డి.ఎల్,కానీ ఏ ట్రాక్టర్ కి ఇన్సూరెన్స్ కనిపించని వైనం.


.....డ్రైవర్లు గా కొనసాగుతున్న మైనర్ పిల్లలు

...వారికి ఒక చేతిలో సెలఫోన్, ఇంకో చేతిలో స్టీరింగ్.

....అధికారుల కదలికలను క్షణాల్లో ప్రతి గ్రామానికి చెర వేస్తున్న... ఇంటి మనుషులే.

**రొద్దం జూన్ 08(సీమవార్త)**

మండలములో ఉన్న పెన్నా నదిలో పట్టపగలే ఇసుకను తోడేస్తున్నారు. వారిని సంబంధిత అధికారులు కట్టడి చేయడములో విఫలం అవుతున్నారని మండల ప్రజలు నోటా వినిపిస్తున్నాది.అయితే సంబంధిత అధికారులు కదలికలను ప్రతి గ్రామానికి ప్రతి ట్రాక్టర్ ఓనర్ కు ఇంటి మనుషులే వారే చేరవేస్తున్నారని సమాచారం.అలాంటి వారిని ట్రాక్టర్ ఓనర్లు భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారని మండల రైతాంగం విమర్శిస్తున్నది. అయితే మండల అధికారులు మాత్రం పట్టుకొంటున్నారు వదిలేస్తున్నారు అని ట్రాక్టర్ నీ కట్టుకున్నోడుబాగా సంపాధించుకొంటున్నారని మండల ప్రజలు జ్యోతిష్యం చెపుతున్నారు.ఇది ఇలా ఉండగా కొన్ని ట్రాక్టర్ల కు - మిగతా3లో



# అంగన్వాడి టీచర్లకు...నవచేతన శిక్షణ.

.... సూపర్వైజర్లు మంజుల, రాధ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల జూన్ 8 సీమ వార్త

మండలం లోని పాల సముద్రం బూడిలి సెక్టార్ పరిధిలో సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆదేశాల తో సూపర్వైజర్, రాధ, మంజుల ఆధ్వర్యంలో 3 వ బ్యాచ్ అంగన్వాడీ టీచర్స్ కి 'నవచేతన' బాల్య రంభ అభివృద్ధి స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం బాలికలఉన్నత పాఠశాలలోనిర్వహించారు. ప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే లక్ష్యంగా తొలి వెయ్యి రోజులు చిన్నారి భవిష్యత్తును నిర్ణయించే అవకాశం గర్భధారణ నుండి రెండేళ్ల వయసు వరకు ఉండే తొలి వెయ్యి రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైనవి సిడిపిఓ సూపర్వైజర్ పేర్కొన్నారు ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం మూడు సంవత్సరాల వయసులోపు 90 శాతం ఆరు సంవత్సరాల వయసులోకి పూర్తవుతుందని వివరించారు ప్రారంభ సమయాల్లో అందే పోషకాహారం ఆరోగ్య సంరక్షణ ప్రారంభ అభ్యసన అవకాశాలు భద్రతా మరియు ప్రేరణ పిల్లల భవిష్యత్తు విద్య ఆరోగ్యం మరియు శ్రేయస్సు పై గణనీయమైన ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో సేవలు అందించేందుకు



మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ వైద్య మరియు ఆరోగ్య శాఖతో సమన్వయంగా నవచేతనా అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం సున్నా నుండి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు నవచేతన వేదిక ద్వారా అంగన్వాడి కార్యకర్తలు పిల్లల్లో స్థూల చలన నైపుణ్యాలు సూక్ష్మ చలన నైపుణ్యాలు భాషాభివృద్ధి జ్ఞాన వికాసం మరియు సామాజిక భావోద్వేగా అభివృద్ధి అంటే ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలను పరిశీలించగలరని తెలిపారు దీని ద్వారా అదనపు మద్దతు లేదా ముందస్తు సేవలు అవసరమయ్యే పిల్లలను త్వరగా గుర్తించవచ్చు అని చెప్పారు ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు అయ్యేలా అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి మెడికల్ ఆఫీసర్ శృతి, పర్యవేక్షకురాలు రాధ, మంజుల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయ కర్త ఈరాలక్కప్ప



మడకశిర జూన్ 6 సీమ వార్త

పావగడ మాజీ ఎమ్మెల్యే వెంకటరమణప్ప వైకుంఠ సమారాధన కార్యక్రమంలో నియోజకవర్గం హాజరయ్యారు. సోమవారం పావగడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ నివాసంలో వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొని కుమారుడు వెంకటేష్ ని పరామర్శించడం జరిగింది. అలాగే కర్ణాటక డిప్యూటీ సీఎం పరమేశ్వరయ్య కూడా ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ ఇ సి మెంబర్ గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రామిరెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఆలుకూరు కాంత్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా యువజన విభాగ కార్యదర్శి లక్ష్మీనారాయణ,మడకశిర తాలూకా యువజన విభాగ అధ్యక్షులు శేషాద్రి, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏఐ ఎనేబుల్ స్క్రీనింగ్ ద్వారా అంగనవాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం

మడకశిర జూన్ 8 సీమ వార్త

ఏఐ ఎనేబుల్ స్క్రీనింగ్ ద్వారా అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని హారే సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం ఏర్పాటు చేశారు. దీని ద్వారా పుట్టినప్పటినుంచి ఆరు సంవత్సరముల వరకు గల పిల్లలలో అభివృద్ధి ఆలస్యములను వెంటనే గుర్తించి వారిని సామర్థ్యాలను అభివృద్ధి చేసే దిశగా అంగన్వాడీ కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించటం జరిగినది. ఇందులో భాగంగా ప్రతి చిన్నారికి జీవితంలో అద్భుతం ఆరంభాన్ని అందించడం కోసం బిడ్డ తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచే స్టిములేషన్ ప్రారంభించాలి. అదేవిధంగా బిడ్డ పుట్టినప్పటినుంచి మూడు సంవత్సరాల వరకు జరిగే అభివృద్ధి దశలో ఆలస్యాలను వెంటనే గుర్తించాలి. ఈ విధంగా గుర్తించిన విషయాలను సాంకేతికంగా ఫోన్ యాప్ ద్వారా పొందుపరిచి ఆలస్యాలను పిల్లలు అధిగమించేలా చేసి వారు జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా మిగతా సాధారణ పిల్లలతో పాటుగా తన జీవన ప్రమాణాలు మెరుగుపరచుకునే విధంగా చేయడం కోసమే ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి బిడ్డకు తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచి రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు గల వెయ్యి రోజులు చిన్నారి భవిష్యత్తుకు అత్యంత కీలకమైనది కావున బిడ్డ మూడు సంవత్సరాల వయసు వరకు మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుంది ఆరు సంవత్సరాల వయసు వచ్చేవరకు 90% మెదడు అభివృద్ధి జరుగుతుంది కావున ఈ సమయంలో వారి అభివృద్ధి ఆలస్యాలను వెంటనే గుర్తించగలిగినట్లయితే వారిని మంచి ఆరోగ్యకరమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కనుక బిడ్డకు పోషకాహారం ఆరోగ్యం స్పందనాత్మక సంరక్షణ ప్రారంభ అభ్యసన అవకాశాలు భద్రతా మరియు ప్రేరణ ఇవ్వడం



ద్వారా పిల్లల భవిష్యత్తును వారి శ్రేయస్సును తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుంది ఈ విషయాలన్నింటిపై అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లు సిడిపిఓ మెడికల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ను పరిశీలించిన: బిజెపి నాయకులు,

నల్లమాడ:జూన్08 (సీమ వార్త ):



స్థానిక మండల పరిధిలోని వంకరకుంట గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ప్రభుత్వం రైతులకు 2026 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జరుగుతున్న రాయితీ వేరుశనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సోమవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి,



కౌలు రైతుల రాష్ట్ర కో-కన్వీనర్ డాక్టర్ సోముగుట్ట హనుమంత్ రెడ్డి,బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు మురళి మోహన్ కలిసి పరిశీలించారు.అనంతరం రిజిస్ట్రేషన్ ప్రక్రియ వివరాలను పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ భాష, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ నాగేంద్ర ను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం 40% రాయితీతో అందజేయనున్న వేరుశనగ కాయల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,అర్హులైన ప్రతి ఒక్క రైతుకు సబ్సిడీ వేరుశనగ కాయలు, ఎరువులు,వ్యవసాయ సదుపాయాలు సకాలంలో అందేలా చూడాలని అధికారులును వారు కోరారు. అంతేకాకుండా ఈ ఏడాది వర్షాలు అనుకూలంగా పడి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ రైతులు తమ అభిప్రాయం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి, కౌలు రైతుల రాష్ట్ర కో- కన్వీనర్ డాక్టర్ సోమగుట్ట హనుమంత్ రెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు మురళీమోహన్,ఆ గ్రామ రైతులు శివారెడ్డి,మాధవరెడ్డి, వెంకటరెడ్డి,ఆదినారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మంత్రి ఇలాఖాలో చేనేతలు పెన్షన్ల కోసం ఎదురు చూపులు

- ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం

సోమందేపల్లి జూన్ 8 సీమ వార్త

50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని తహసిల్దార్ మారుతి కు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలా నారాయణస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు ఎటువంటి పెన్షన్లు మంజూరు చేయడం లేదని స్థానికంగా చేనేత మంత్రి ఉన్నారని చెప్పుకోవడమే గాని ఆమె నుంచి చేనేతలకు ఎటువంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న పింఛన్ల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలో 411 చేనేత పెన్షన్లు ఉండగా అందులో దాదాపు 200 మందికి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేనేత పెన్షన్లు ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికి ఎటువంటి పెన్షన్లు ఎవరికి ఇవ్వడం లేదన్నారు. 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు కంటిచూపు సన్నగిల్లి, చేనేత పనిచేయలేక భవన నిర్మాణ కూలీగా వలస పోవడం జరుగుతోందోని నిర్మాణంలో ఉన్న ఏ ఇంటి వద్దకైనా వెళ్లి పరిశీలన చేస్తే అందులో ఇద్దరు ముగ్గురు చేనేత కార్మికులే ఉంటారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా చేనేత కార్మికుల కష్టాలు తెలుసుకొని 50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులకు పెన్షన్లు ఇచ్చే దిశగా అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్



చేనేత కార్మిక సంఘం, మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి నాయకులు దాసరి సుధాకర్, మణతూరి ఈశ్వర్, మాయకుంట్ల ప్రసాద్, మాయకుంట్ల నారాయణస్వామి, నిషార్, కోదండ, లక్ష్మీనారాయణ, వడ్డే ఆంజనేయులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత



మడకశిర జూన్ 8 సీమ వార్త

నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండల మోపురుగుండులో వైకాపా కార్యకర్త లింగయ్యను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. లింగయ్య ను పరిమర్శించిన వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయ కర్త ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ లింగయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గుడిబండ మండలం లోని మోపుర గుండు పంచాయితీకి సంబంధించిన మాజీ వార్డ్ మెంబెర్ లింగయ్య ను పరామర్శించి ఆర్థికంగా 5000/- రూపాయలు సహాయం చేసి పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని బరోసా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప జన్మదిన వేడుకలు

మడకశిర జూన్ 8 సీమ వార్త



నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈరలకప్ప జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సమన్వయకర్త ఈరలకప్ప కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గౌడనహల్లి నరసింహ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## మధ్యాహ్నమైన తెరుచుకోని సచివాలయం!

- అధికారుల కోసం వేచి ఉన్న ప్రజలు

అమరాపురం జూన్ 8 .సీమవార్త




ప్రజలకు ప్రభుత్వ సేవలను ఉన్నచోటే అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం తీసుకుని వస్తే అందుకు భిన్నంగా సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నట్లు మండల వ్యాప్తంగా విమర్శలున్నాయి. మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామ లో ఉన్న సచివాలయం మధ్యాహ్నం 12 గంటల సమయమైన వాకలి తీయకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు కార్యాలయం ముందే వేచి చూసే పరిస్థితి సోమవారం నెలకొన్నది. అనేకమంది పనుల నిమిత్తం విచ్చేసిన ప్రజలు గంటల కొలది వేచి ఉండి ఆపై అధికారులకు తెలియజేసిన ఫలితం శూన్యం. అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా విధులకు హాజరవుతున్నారు అర్థం కావడం లేదని వాపోతున్నారు.అంతేకాకుండా ఖరీఫ్ సీజన్ కావడంతో రైతులకు వేరుసెనగ విత్తన కాయల పంపిణీ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వందలాదిమందిగా రైతులు వేచి ఉన్నారు.సంబంధిత అధికారులు ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బంది సక్రమంగా సచివాలయానికి వచ్చే విధంగా చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు. ప్రస్తుతం రైతులు బ్యాంకులో తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకోవాల్సి ఉండడంతో ఫ్రీ హోల్డ్ కారణంగా వన్ బి అడంగల్ లో సంతకాల కోసం సచివాలయానికి వచ్చే పరిస్థితి ఉన్నందున అధికారులు రైతుల సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినట్లు గ్రామ ప్రజలు వా పోయారు

## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన తహసిల్దార్

మడకశిర జూన్ 8 సీమ వార్త



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారము నూతన తహసిల్దార్ గా పూజారి ముకుందా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఇంచార్జ్ తహసిల్దార్ బదిలీ కావడంతో ఆ స్థానంలో నూతనంగా పూజారి ముకుంద పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందితో సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ వేగవంతంగా కృషిచేసి ప్రజా సమస్యలు తీర్చాలని ఈ సందర్భంగా సిబ్బందిని కోరారు. తహసిల్దార్ ముకుంద మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## కమర్షియల్ బిల్డింగ్ ల కొలతల ప్రకారం ట్యాక్స్.

.... పలు బిల్డింగ్ లను పరిశీలించిన... ఎంపీడీవో కమల భాయ్, ఈవో సంజయ్.

గోరంట్ల జూన్ 8 సీమ వార్త.



గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని నిర్మాణంలో ఉన్న పలు కమర్షియల్ బిల్డింగ్ ల కొలతల ప్రకారం ట్యాక్స్ నిర్ధారించేందుకు సోమవారం ఎంపీడీవో కమల భాయ్, మేజర్ పంచాయతీ ఈవో సంజయ్ లు పలు భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఉదయ్ కిరణ్ స్కూల్ మరియు న్యూ మాంటిసోరి బిల్డింగ్ ల కొలతలను తీసి వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేసి ఆ కొలతల ఆధారంగా ఆన్లైన్ ద్వారా నిర్ధారించిన హౌస్ టాక్స్ ను బిల్డింగ్ ఓనర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, పంచాయితీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్వో ఆత్మహత్య ఘటనను నిరసిస్తూ ఆందోళన

ఓబులదేవరచెరువు (జూన్8)సీమవార్త:




కర్నూలు జిల్లా వెంకయ్య పల్లె విఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య ఘటనను నిరసిస్తూ స్థానిక రెవెన్యూ సిబ్బంది (అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద జేఏసీ సిబ్బంది మాట్లాడారు.... కర్నూలు జిల్లా వెంకయ్య పల్లె విఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ అధికారుల నిర్లక్ష్యంతో ఆత్మహత్య చేసుకోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ తాహహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు జేఏసీ సిబ్బంది మాట్లాడుతూ... పై స్థాయి అధికారుల నిర్లక్ష్యంతో వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు సిబ్బందితో సహకరించాలన్నారు. విఆర్ఓ మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు కారణమైన అధికారులపై తగిన చర్యలు తీసుకొని రోడ్డునపడ్డ మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వోలు,వీఆర్ఏల తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీఓను మర్యాద పూర్వకంగా కలసిన డాక్టర్ చేకూరి గంగులయ్య...

తనకల్లు, జూన్ 8 సీమ వార్త న్యూస్...



శ్రీ సత్య సాయి జిల్లా నూతనంగా వచ్చిన కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి శ్రీ ఏ కళావతి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన డివిఎంసి అండ్ హెచ్ఆర్సీఐ జిల్లా చైర్మన్ డాక్టర్ చెరుకూరి గంగులయ్య మరియు తనకల్ మండల్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తోపు పారేశు కదిరి డివిజన్ డివిఎంసి సభ్యులు బశెట్టి రవీంద్ర.

ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పౌర హక్కుల దినోత్సవం సరిగా జరగలేదని అన్ని మండలాలలో జరగాలని రివ్యూ మీటింగ్లో లాస్ట్ మీటింగ్లో జరిగిండేది మళ్లీ ఏమి చేసినదిచెప్పాలని. బర్రెల గ్రౌండ్స్ ఆన్లైన్ చేయాలని. ఎస్సీ ఎస్టీల భూములు, ఇండ్ల స్థలాలు చాలా దురాక్రమనకు గురైనాయని వాటిని తిరిగి వారికి న్యాయం చేయాలని ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి తర్వాత కలిసి చెబుతామని తెలియజేసినారు

## మహిళలు మన డబ్బు మన లెక్కలపై అవగాహన ర్యాలీ

అమరాపురం జూన్ 8 సీమవార్త



మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామం నందు సోమవారం మహిళా సంఘాల సభ్యులు మరియు స్థానిక టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ఏపీఎం సిసి భాస్కర్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా అమరాపురం,హాలుకూరు గ్రామాలలో తులసి గ్రామక్య సంఘం మహిళలతో భారీ ర్యాలీని నిర్వచించారు. ఈ సందర్భంగా ఏపిఎం ముత్యాలప్ప మాట్లాడుతూ సంఘ సభ్యులకు డిజిటల్ లావాదేవీల గురించి అవగాహన కార్యక్రమంలో భాగంగా మన డబ్బు మన లెక్కలు అని కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని,మహిళ సంఘాల సభ్యులు తమ మొబైల్ లో తమ లెక్కలను చూసుకునే విధంగా అవగాహన కల్పించమన్నారు. మహిళలు తమ సంఘ డబ్బులను తాము స్వయంగా చూసుకొని విధంగా ఎదగాలి అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసి నాగరాజు, సంఘ సభ్యులు మహిళలు భారీగా పాల్గొన్నారు.

## రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయండి

మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్

అమరాపురం జూన్ 8 సీమవార్త



మండలంలోని రైతుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బి. హనుమంతుని మండల టిడిపి యువ నాయకుడు, మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజుతారక్ విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించినారు.రెవెన్యూ సంస్థలను పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దారును కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆయన తెలిపారు.. అదేవిధంగా ఆలదపల్లి టిడిపి సీనియర్ నాయకులు మాజి సర్పంచులు పాండురంగప్ప, చంద్రప్ప, కన్వీనర్ యాంజారప్ప, డీలర్ తిప్పేస్వామి, శివకుమార్ తదితరులు కూడా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- దళిత అభ్యర్థులకు న్యాయం చేయాలి --

వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ డిమాండ్

పుట్టపర్తి, జూన్08, (సీమవార్త బ్యూరో) :-





డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అక్రమాలపై సీబీఐతో విచారణ జరిపించాలని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఎస్సీలో దళిత అభ్యర్థులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ సోమవారం పుట్టపర్తిలో జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ సభ్యులు, దళిత నిరుద్యోగులు, యువకులు గణేష్ సర్కిల్ నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ అర్హులైన దళిత, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు ఓపెన్ కేటగిరీలో మెరిట్ సాధించినా వారిని రిజర్వ్ కోటాలోకి చేర్చడం వల్ల ఆయా వర్గాలకు సీట్ల పరంగా నష్టం జరుగుతోందని ఆయన అన్నారు. దళిత అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు సత్యసాయి జిల్లా పరిశీలకులు మిద్దె కుళ్లాయప్ప మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు దళితులపై నిజంగా ప్రేమ ఉంటే ప్రస్తుత డీఎస్సీ నియామకాన్ని రద్దు చేసి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కోరారు. అప్పుడే అర్హత ఉన్న దళిత అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర తిప్పన్న, చౌడప్ప, ఆంజనేయులు, జిల్లా నాయకులు,కమిటీ సభ్యులు ఫోటోసాయి, భాస్కర్, చిన్నప్ప, రామగిరి అనిల్, ఈశ్వర్, అజంత, కిష్ట, చిన్నప్పయ్య, రంగనాథ్, రామయ్య, నరసింహులు, చందు, రామాంజి, నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు గంగిశెట్టి నారాయణస్వామి, నరసింహులు, ఆలమూరు ఓబులేషు, నాగేంద్ర, మండల కమిటీ నాయకులు నరసింహులు, శంకర్, గోపి, గంగాధర్, నారాయణప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# కదిరి జనానికి... విష్ణు వీర తిలకం.

......కదిరిలో బీజేపీ వైపు పెరుగుతున్న ఆకర్షణ

...300 మందికి పైగా నాయకులు, కార్యకర్తల చేరిక

కదిరి, జూన్ 8 సీమ వార్త





కదిరి రూరల్ మండలాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరారు.బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు వా. విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన చేరిక కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లికి చెందిన వెంకట నారాయణరెడ్డి, కదిరి పట్టణానికి చెందిన వెంకటరెడ్డి, కుటాగుళ్లకు చెందిన మహిళా నేత నాగేశ్వరి, ప్రముఖ వైద్యులు జ్ఞానేశ్వర్తో పాటు మైనారిటీ వర్గానికి చెందిన పలువురు నాయకులు తమ అనుచరులతో కలిసి దాదాపు 300 మంది బీజేపీ కండువాలు ధరించి అధికారికంగా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, జాతీయవాద భావజాలం, పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీలో చేరడం పార్టీపై రోజురోజుకూ పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు రొద్దం ఉత్తమ్ రెడ్డి, బూదిలి సుదర్శన్, డి.ఎల్. ఆంజనేయులు, మేకల నాగార్జున, యువ మోర్చా నాయకులు ప్రతాప్, మైనారిటీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మైనుద్దీన్, రామచంద్రరెడ్డి, ఎర్రంశెట్టి రమేష్ బాబు, విడగొట్టు శ్రీనివాసులు, కుటాగుళ్ల సూర్యశేఖర్ రెడ్డి, నందిశెట్టి బాబు, తెలపాటి రవీందర్ నాయుడు, తిమ్మరాజు జనార్ధన్, మంజునాథ్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు."సబ్కా సాథ్ -- సబ్కా వికాస్ -- సబ్కా విశ్వాస్" నినాదంతో కదిరిలో బీజేపీ బలపడుతున్నదని ఈ భారీ చేరికలు మరోసారి స్పష్టం చేశాయి.

# ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై అధికారులతో మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్ష.

- సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్.

ధర్మవరం జూన్ 8 సీమ వార్త;






ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై అధికారులతో మంత్రి సత్య కుమార్ యాదవ్ తో పాటు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి అధికారి కేవలం తన శాఖకే పరిమితం కాకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన ప్రణాళికతో నీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని, ప్రజలకు కనీస అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో భూసేకరణ, పరిహారం వంటి అంశాల వల్ల ఎక్కడైనా ఆలస్యం జరుగుతున్నట్లయితే సంబంధిత అధికారులు వెంటనే పరిష్కార మార్గాలు కనుగొని పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా కదిరి గేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ , గ్రామీణ రహదారులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలకు అన్నదానం

తమ పాప మొదటి జన్మదినం నీ పెద్దల నడుమ వేడుకలు

గోరంట్ల లోని మంజుల ఉమెన్స్ అనాథ శరణాలయం లో భోజనం

గోరంట్ల జూన్ 08 సీమ వార్త.



తమ బిడ్డ మొదటి జన్మదిన వేడుకలను అనాథ శరణాలయం లో జరిపి అందరికీ ఆదర్శం గా నిలిచారు ఆ దంపతులు, తమ్మినాయునిపల్లి కి చెందిన ఈ దంపతులు బెంగళూరు లో సాఫ్ట్వేర్ ఇంజనీరు గా పనిచేస్తున్నరూ,రెడ్డి చెరువుపల్లి పంచాయతీకి చెందిన జనార్ధన్ రాజేశ్వరి ల ముద్దుల తనయ తరుణ్య లక్ష్మి మొదటి జన్మదిన వేడుకలు పెద్ద వారి మధ్య జరపాలని,తమ బిడ్డకు పెద్దల ఆశీర్వాదం ఉండాలని తలిచారు ఆ తల్లిదండ్రులు,ఇందులో భాగంగా సోమవారం గోరంట్ల లోని మంజుల విమెన్స్ చారిటబుల్ ట్రస్ట్ లో అనాధ వృద్ధుల నడుమ తమ బిడ్డ జన్మదినం ను జరిపి,వారి నడుమ కేకు కట్ చేసి పెద్దల చేత తమ పాప కి కేకు తినిపించారు,అనంతరం ఈ అనాథ శరణాలయం లోని వృద్ధులకు అన్నదానం చేశారు జనార్ధన్ రాజేశ్వరి దంపతులు,ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని,వారు లేకపోతే మనకు జీవితం లేదని అందరూ గ్రహించి వారిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు ఈ దంపతులు,ఈ సందర్భంగా ఈ అనాధ శరణాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 50 మూటలు సిమెంట్ ను ఈ దంపతులు విరాళం గా ఇచ్చారు.

## అధిక పని ఒత్తిడితోనే.. రెవెన్యూ సిబ్బంది ఆత్మహత్య కు పాల్పడుతున్నారు.

.... గోరంట్ల తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన రెవిన్యూ సిబ్బంది.

గోరంట్ల జూన్ 8 సీమ వార్త.



షేక్ మహమ్మద్ హుస్సేన్, వార్డు రెవెన్యూ కార్యదర్శి, కర్నూల్ జిల్లా వారు అధిక పని ఒత్తిడి వలన ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటనకు నిరసనగా మండల గ్రామ రెవెన్యూ సంఘమా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాగరాజరావు నేతృతంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నల్ల రిబ్బన్లు ధరించి శాంతియూత నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాగరాజరావు మాట్లాడుతూ మరణమునకు కారణమైన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో గోరంట్ల మండల గ్రామ రెవెన్యూ అధికారుల అధ్యక్షులు శ్రీ. కె. నాగరాజా రావు, వీఆర్వో లు పి. అశోక్ కుమార్, మన్సూర్, రమేష్, నాగప్ప వారులు గ్రామ సర్వేయర్లు బి. రాజా, గాయత్రి, సంధ్య, శీనా నాయక్, వీఆర్ఏ లు టి. శివప్ప, టి. శ్రీనివాసులు, నరసింహులు, నరసింహ ప్రసాద్ వారులు పాల్గొనడమైనది.

# ఓటరు జాబితా సవరణ పై
# అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

- ఓటు హక్కు పవిత్రమైనది... ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి
- పారదర్శక ఓటరు జాబితా కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2026 కీలకం
- ఓటరు జాబితా సవరణపై నాయకులు, కార్యకర్తలకు మంత్రి అవగాహన కార్యక్రమం.

**ధర్మవరం రూరల్ జూన్ 08 సీమవార్త :**




ధర్మవరం పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో సోమవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2026 ఓటరు జాబితా సవరణపై నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటు హక్కు పొందేలా చూడటం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నికల వ్యవస్థ మరింత పారదర్శకంగా, నిష్పాక్షికంగా ఉండేందుకు భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2026 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రస్తుతం ఓటరు జాబితాల్లో మరణించిన వారి పేర్లు కొనసాగడం, ఒకే వ్యక్తికి రెండు ప్రాంతాల్లో పేర్లు ఉండడం, నివాసం మారిన వారి వివరాలు మార్పు కాకపోవడం, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు కాకపోవడం వంటి సమస్యలను పరిష్కరించడమే ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావడానికి అవకాశం కల్పించబడుతుందని మంత్రి తెలిపారు. అలాగే ప్రతి ఓటరు వివరాలు పూర్తిగా పరిశీలించి సరైన జాబితా రూపొందించడమే ఎన్నికల సంఘం లక్ష్యమని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం అమలు విధానాన్ని వివరిస్తూ... ప్రత్యేకంగా నియమించబడిన బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తారని తెలిపారు. ఓటర్ల పేర్లు, చిరునామాలు, కుటుంబ వివరాలు మరియు ఇతర అవసరమైన అంశాలను ధృవీకరిస్తారని చెప్పారు. అలాగే ఆఫ్‌లైన్ విధానంలో బి ఎల్ వో లకు నేరుగా ఫారాలు అందించవచ్చని, ఆన్‌లైన్ ద్వారా ఎన్ వి ఎస్ పి వెబ్‌సైట్ ద్వారా కూడా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉందని వివరించారు.

బూత్ పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి సమాచారాన్ని సేకరించడం, ఓటర్ల వివరాలను ధృవీకరించడం, కొత్త ఓటర్లను గుర్తించడం, ఓటరు జాబితాలో పొరపాట్లు ఉంటే వాటిని సరిచేయడం, అవసరమైన ఫారాలు అందించడం వంటి బాధ్యతలు బి.ఎల్.ఓ లకు ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం.శేఖర్, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, సర్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, మార్కెట్ యార్డ్ ఛైర్పర్సన్ అంబటి అరుణశ్రీ, సీనియర్ నాయకులు అంబటి సతీష్, జడ్పిటిసి కోటి సుధా, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, అంజనరెడ్డి, గొట్లూరు చంద్ర, ఆకులేటి భాస్కర్, బి ఎల్ ఎ -2 లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతినిధులు మరియు పలువురు హాజరై పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా
# కలెక్టర్ మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్.




- భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి... అధికారులకు మంత్రి ఆదేశాలు
- ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం
- అర్జీల పరిష్కారంలో అలసత్వానికి తావు లేదు
- ప్రజల న్యాయమైన సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పిస్తాం
- ప్రజా సమస్యలపై రాజీ లేదు... స్పందనలో వేగం పెంచాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం రూరల్ జూన్ 08సీమవార్త :--**

ధర్మవరం పట్టణంలోని స్థానిక కోర్టు హాల్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్‌లతో కలిసి మంత్రి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజల సమస్యలను అధికారులు సున్నితంగా పరిగణించి నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో ఎటువంటి అలసత్వం లేదా నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, ప్రజలకు న్యాయం త్వరితగతిన అందేలా పనిచేయాలని అధికారులకు ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు ప్రధానంగా రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలపై పెద్ద సంఖ్యలో వినతులు సమర్పించారు. భూ హద్దుల వివాదాలు, పట్టాదార్ పాస్‌బుక్స్‌లో పేర్ల మార్పులు, వారసత్వ హక్కుల నమోదు, ఆన్‌లైన్ ఆదంగల్--రివిజన్ సమస్యలు, భూముల రీసర్వే సమస్యలు, ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, రైతుల భూముల సరిహద్దు వివాదాలు, భూమి రికార్డుల సవరణ, సాగుభూములపై హక్కుల అంశాలు వంటి సమస్యలను ప్రజలు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు అందించిన ప్రతి అర్జీని అధికారులు బాధ్యతాయుతంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, బాధితులకు న్యాయం జరగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి శాశ్వత పరిష్కార మార్గాలను చూపించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా అర్జీదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామన్నారు. జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ... రెవెన్యూ మరియు ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులను త్వరితగతిన క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 132 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లాస్థాయి వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సమస్యలపై వినతి పత్రాలను అందజేశారు.

# మనకు ప్రతి ఓటు ఎంతో కీలకం.

....వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జెండా రెప రెప లాడాలి
....సర్ పై క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండండి.
.....టీడీపీ ఓట్లు తొలగించకుండా ముందుగా జాగ్రత్తపడండి.
.....రెండేళ్లలో కూటమి పాలనలో నియోజవర్గం కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి.
....ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించినవైనం
.....పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి.

**పుట్టపర్తి, జూన్ 8:సీమ వార్త.**




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నామని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) కార్యక్రమంపై పుట్టపర్తి నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జిలు, కో-క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, కో-యూనిట్ ఇంచార్జిలు, టీడీపీ ముఖ్య నాయకులతో నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని పార్టీ నాయకులకు సూచించారు. ప్రతి ఒక్క ఓటు కీలకమని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ముఖ్యంగా టీడీపీ మద్దతుదారుల ఓట్లు తొలగించబడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం సుపరిపాలన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి కూటమిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు .దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, దూరదృష్టి, విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి నాయకత్వం వహించడం ప్రజల అదృష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ మండల టీడీపీ కన్వీనర్లు ,క్లస్టర్ ఇంచార్జులు , యూనిట్ ఇంచార్జులు ,కో క్లస్టర్ ఇంచార్జు కూటమిపార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జిలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరంలో ఇన్‌చార్జి పాలనకు ముగింపు పలకాలి.

-మంత్రి సత్యకుమార్‌కు బీఎస్పీ వినతి.

**ధర్మవరం జూన్ 8 సీమ వార్త;**



ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ శాఖల్లో కొనసాగుతున్న సిబ్బంది కొరత, ఖాళీ పోస్టులు మరియు ఇన్‌చార్జి పాలన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఎస్పీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రీవెన్స్ డే లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీఎస్పీ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ధర్మవరం డివిజన్‌లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటం పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమన్నారు. రెగ్యులర్ ఆర్డీవో, డీఎస్పీ నియామకాలు లేకపోవడం, గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కొరత కారణంగా ప్రజలకు సేవలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కార్యదర్శి రాచర్ల నారాయణస్వామి, బత్తలపల్లి అధ్యక్షులు అక్కిం నవీన్ కుమార్, ఎస్సీ జనసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్ కు సన్మానం చేస్తున్న కూటమి నాయకులు



**అమరాపురం జూన్ 8 సీమవార్త**

మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బి. హనుమంతుని కూటమి నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించినారు.ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి,మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్ , ప్రధాన కార్యదర్శి నాగరాజు, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్, మండల క్లస్టర్ కో కన్వీనర్లు మంజు తారక్,చెన్నప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, దివాకర్రెడ్డి మంజన్న, శకునప్ప గురుసిద్ధప్ప,బి.ఎస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ సంస్థలను పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దారును కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆయన తెలిపారు.. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకుడు విశ్వేశ్వర, మాజీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, మాజీ డీలర్ తదితరులు తహసిల్దార్ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## నూతన దంపతుల మానవత్వానికి సెల్యూట్

....రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకొన్నారు

**మడకశిర జూన్ 8 సీమ వార్త**



మండల పరిధిలోని ఉగ్రేపల్లి సమీపంలోని భూతప్ప కనుమ వద్ద సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ విద్యార్థినికి నూతన దంపతులు, స్థానిక యువకులు సకాలంలో సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాలకు వెళితే



నియోజకవర్గ పరిధిలోనిగుడిబండ మండలం ఈరేజేహళ్ళి గ్రామానికి చెందిన రమేష్ కుమార్తె ప్రకృతి, మడకశిరలోని ఎస్ వై టి ఆర్ డిగ్రీ కళాశాలలో సెమిస్టర్ పరీక్షల హాల్ టికెట్ తీసుకుని తన తండ్రితో కలిసి బైక్‌పై ఇంటికి వస్తుండగా,



మరో బైక్ ఢీకొనడంతో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ప్రకృతి బైక్‌పై నుంచి ఎగిరిపడి ముక్కు, కాలికి తీవ్ర గాయాలపాలై నొప్పితో విలవిల్లాడింది.అదే సమయంలో అక్కడ ఉన్న కర్ణాటక రాష్ట్రం ధర్మపురి మండలం హల్లద్ది గ్రామానికి చెందిన మంజునాథ్ (తండ్రి రామన్న), కుటుంబ సభ్యులు, అలాగే పేలుబండ బసవరాజు, హోసహట్టి హనుమంతరాయ వెంటనే స్పందించారు.వారు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, అంబులెన్స్ చేరుకోవడానికి సుమారు అరగంట సమయం పడుతుందని తెలిసింది. బాధితురాలి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఆలస్యం చేయకుండా పేలుబండ బసవరాజు,హోసహట్టిహనుమంతరాయ, మంజునాథ్ వారి భార్య తమ కారులో ప్రకృతిని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు వెంటనే చికిత్స అందించడంతో ప్రమాదం నుంచి ఆమె ప్రాణాపాయం తప్పింది.విశేషం ఏమిటంటే, మంజునాథ్ వారి భార్య నూతన దంపతులు. వారి వివాహం జరిగి కేవలం వారం రోజులు మాత్రమే అయినప్పటికీ, తమ వ్యక్తిగత ఆనందాలను పక్కన పెట్టి అపరిచితురాలైన ఓ చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మంజునాథ్ దంపతులు, వారి కుటుంబ సభ్యులు, పేలుబండ బసవరాజు, హనుమంతరాయలను స్థానికులు అభినందిస్తున్నారు. ఆపదలో ఆదుకున్నవారే నిజమైన మనుషులు" అనే మాటను ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## విఆర్ఓ మృతి పై నల్లమాడ రెవిన్యూ సిబ్బంది నిరసన



నల్లమాడ: జూన్08 (సీమ వార్త):

కర్నూలు జిల్లా, వెంకయ్యపల్లి లో విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిరసిస్తూ..మండల కేంద్రమైన నల్లమాడలోని తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రెవిన్యూ సిబ్బంది కలిసి సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట మౌనం పాటిస్తూ,నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అధికారుల వేధింపులు, ఒత్తిడే వల్లే వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఇంటి బయట చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని దీనికి అధికారిలే కారణమని ఆరోపించారు. ఆయన ఆత్మహత్యకు కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కావున క్షేత్రస్థాయి ఉద్యోగులపై పని భారం తగ్గించాలని,బిఎల్ వోలపై అధిక ఒత్తిడి చేయరాదని, దిగువ స్థాయి సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారులు పరిష్కరించాలని వారు కోరారు.దీంతో ఆత్మహత్య చేసుకున్న వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబాన్నికి ప్రభుత్వం తగిన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఆర్వోలు,వీఆర్ఏలు తోపాటు రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సరస్సులు రైతులకు ఎంతో ప్రయోజనకరం టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి

మడకశిర జూన్ 8 సీమ వార్త



ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన రెవెన్యూ సర్వీసులు ఎంతో లాభదాయకమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండల కుంభార నాగేపల్లి లో సోమవారము రెవెన్యూ సరస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ప్రవేశపెట్టిన రెవెన్యూ సరస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు .. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గిరీతిమప్ప రైతులు హాజరయ్యారు.

## అత్యవసర కౌన్సిల్ సమావేశం.



పెనుకొండ జూన్ 8 సీమవార్త.

పట్టణంలోని నగర పంచాయితీ కార్యాలయం లో సోమవారం చైర్మన్ ఊమర్ ఫరూక్ అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ నగర పంచాయతీ నీ సెకెండరీ గ్రేడ్ పురపాలక సంఘంగా ఉన్నతీకరణ చేయుటకు ప్రభుత్వానికి లేఖ పంపాలని తమ కార్యాలయంకు లేఖ అందిందన్నారు.15వ ఆర్థిక ప్రణాళిక సంఘం నిధులు వివిధ అభివృద్ధి పనులకు ఉపయోగించి నగర పంచాయితీ ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.సర్వే నంబర్1069 ప్రభుత్వ భూమి లో క్రైస్తవ స్మశానం కు ఒక ఎకరా భూమి కేటాయించుటకు తమకు ఏలాంటి అభ్యంతరం లేదన్నారు.అలాగే సర్వే నం. 1245-1లో ఐటిఐ కు 2ఎకరాల స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. రోడ్లు, కాలువలు, వీధి దీపాలు వంటి మౌళిక సదుపాయం తదితర సదుపాయలతో నగర పంచాయతీ ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.వివిధ పనులకు రూ. 200,00,000 లు కేటాయించి పనులు చేయడం జరిగిందన్నారు. నీటి ఎద్దడి రాకుండా ఆ ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగు జాగ్రత్త లు తీసుకోవడం జరిగిందన్నారు కార్యక్రమం లో కమీషనర్ సతీష్ కుమార్, ఛైర్మెన్ ఊమర్ ఫరూక్,వైస్ ఛైర్మెన్ సునీల్, కౌన్సిలర్లు రామాంజనేయులు, భాస్కర్ నాయక్, శోభన్ సప్తగిరి,సంజీవమ్మ, రఘునాథరెడ్డి, గీత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలం కేటాయించండి

అమరాపురం జూన్ 8 సీమ వార్త



మండల పరిధిలోని తమ్మడేపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలాన్ని కేటాయించాలని తాసిల్దార్ హనుమంతు కు వినతిని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శివకుమార్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిన్నప్ప, యువకులు షణ్ముఖ సుందర్, శాంత కుమార్, రాజు, సుమంత్, మధు, తిప్పే స్వామి, పవన్ తదితరులు వినతి అందజేశారు. దీనిపై స్థానిక తహసిల్దార్ మాట్లాడుతూ త్వరలోనే స్థల పరిశీలన చేసి అందించడానికి కృషి చేస్తామన్నారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి

మడకశిర జూన్ 8 సీమ వార్త



నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం జిరిగేపల్లి గ్రామంలో వెలసిన అమ్మాజీ దేవత దేవాలయంలో సోమవారము తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కే ఎన్ పల్లి సురేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖశాంతాలతో ఉండాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఆలయ అర్చకులు మారన్న ప్రత్యేక పూజలు చేసి శాలువతో సత్కరించారు.

# 2029లో జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యం : వైసీపీ నాయకులు



మడకశిర, జూన్ 8: సీమ వార్త పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి స్వగృహంలో సోమవారం నూతనంగా జిల్లా, పట్టణ స్థాయి పదవులు పొందిన నాయకులకు అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన నగేష్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎన్. వసీమ్ బేగ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన ధను, వికలాంగుల సంఘం పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన జబీ ఉల్లా కలిసి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ని, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి ని, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ ని, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హల్కూర్ కాంత్ రాజ్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల్లో పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచాలని, నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనను ప్రజలకు గుర్తు చేస్తూ పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పటిష్టం చేయాలని సూచించారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా పదవులు పొందిన నగేష్, వసీమ్ బేగ్, ధను, జబీ ఉల్లా మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ కి, పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి కి, సమన్వయకర్త ఈరలక్కప్ప కి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి కి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ కి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హల్కూర్ కాంత్ రాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతం కోసం శాయశక్తులా కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ జగన్ గారి నాయకత్వంలో నియోజకవర్గంలో వైసీపీ విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఓం కుమార్, మండల అధ్యక్షులు శ్రీరాములు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంగనాథ్, కార్యదర్శి నరసింహ, జిల్లా యువజన విభాగం కార్యదర్శి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, నాయకులు నరసింహప్ప, హరి, రాజశేఖర్, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు నేతన్న భరోసా 25.000 వేలు ఇవ్వాలి

- తిరుపతిలో ఉన్న ఆర్.డి.డి ఆఫీస్ సత్యసాయి జిల్లా ధర్మవరం లో ఏర్పాటు చేయాలి..
- ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ

**ధర్మవరం రూరల్ జూన్ 08 సీమవార్త :** చేనేత కార్మికులకు నూతన భరోసా 25 వేల రూపాయలు ఇవ్వాలని, తిరుపతిలో ఉన్న ఆర్ డి డి ఆఫీసును ధర్మవరంలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ గ్రీవెన్స్ డే లో మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం అంటే చేనేత పరిశ్రమకు కు పెట్టింది పేరు అటువంటి ధర్మవరంలో గత 5 సంవత్సరాలుగా ధర్మవరంలో విచ్చలవిడిగా పవర్ లూమ్స్ మగ్గాలు వెలిశాయి అని, వీటిని అరికట్టాల్సిన ఆర్ డి డి ఆఫీస్ ధర్మవరానికి దాదాపు, 250 కిలోమీటర్లు దూరంలో ఉండడం వలన ఎటువంటి ఉపయోగం లేదు అని తెలిపారు. ఆగస్టు 7 2025 వ సంవత్సరంలో జాతీయ చేనేత దినోత్సవం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ప్రతి సంవత్సరం 25 వేల రూపాయలు నేతన్న భరోసా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ పథకాన్ని వెంటనే అమలు చేసి చేనేత కార్మికుల ఖాతాలో జమ చేయాలని, చేనేతకు జీఎస్టీ ని రద్దు చేయాలని, అలాగే ఈ వర్ష కాలంలో కార్మికుల మగ్గం గుంటలలో నీరు చేరి నేసిన చీరలు డామేజ్ కావడం జరుగుతుంది అని తెలిపారు. కావున గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నేత కార్మికులకు హామీ ఇచ్చిన వర్ష కాలం భృతి క్రింద నెలకు 4 వేల రూపాయల పథకాన్ని తిరిగి అమలు చేయాలని తెలిపారు. అలాగే ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులకు ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలని తెలిపారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకాన్ని అమలు చేస్తామని అలాగే తిరుపతి లో ఉన్న ఆర్.డి.డి ఇఫిస్ ను ధర్మవరం లో ఏర్పాటు చేసే విధంగా పాలవ్ చేయాలని సత్యసాయి జిల్లా ఏడి రామకృష్ణ కు సూచించారు. వర్షకాల భృతి కూడా అమలు చేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమణ,సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత నాయకులు చెన్నంపల్లి శ్రీనివాసులు, సంకారపు రాజా, పాలగిరి శ్రీధర్, పామల శ్రీనివాసులు, మల్లికార్జున, రామకృష్ణ, ఆదినారాయణ, నారాయణస్వామి చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# అనాధీన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోండి

- తాడిపత్రి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎంర్ పిస్ డిమాండ్
- చిన్న పడమల సర్వే నం. 411-ఏ భూమిపై నూతన తహసీల్దార్ కు వినతి

తాడిపత్రి జూన్ 8 సీమ వార్త:

తాడిపత్రి మండలం చిన్న పడమల గ్రామంలో అనాధీనంగా ఉన్న ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని ఎంర్ పిస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తాడిపత్రి మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ ని ఎంర్ పిస్ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. చిన్న పడమల గ్రామం సర్వే నంబర్ 411-ఏ లో ఉన్న 4.56 సెంట్ల ప్రభుత్వ భూమి చాలా కాలంగా అనాధీనంగా ఉందని తెలిపారు. ఈ భూమిని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగించుకోవాలని లేదా తాడిపత్రి పట్టణంలో ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలుగా విభజించి ఇవ్వాలని కోరారు. ఈ భూమి విషయంపై ఇంతకు ముందు పలుమార్లు అర్జీలు ఇవ్వడం జరిగిందని ఎంర్ పిస్ నాయకులు గుర్తు చేశారు. తహసీల్దార్ కార్యాలయం నుండి వచ్చిన ఎండోర్స్మెంట్‌లో కూడా ఆ భూమి ప్రభుత్వ భూమిగా, అనాధీనంగా నమోదైందని పేర్కొన్నారు. అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రస్తుతం ఆ భూమిని ఎవరూ ఆక్రమించకుండా రక్షించాలని, అర్హులైన నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఇళ్ల స్థలాలుగా మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన తహసీల్దార్ సానుకూలంగా స్పందించి, విషయాన్ని పరిశీలిస్తామని, నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. పేదలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపేది లేదని నాయకులు స్పష్టం చేశారు.

## పాస్టర్ అబ్సలోమ్ బండి ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

బళ్లారి, జూన్ 7సీమవార్త:



ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా, నగరంలోని కోటే ప్రాంతంలో ఉన్న ఆల్ సోల్స్ తెలుగు చర్చిలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

చర్చి పాస్టర్, రెవరెండ్ అబ్సలోమ్ బండి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సండే స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ అబ్సలోమ్ బండి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, చిన్నతనం నుంచే పిల్లలలో పర్యావరణం పట్ల శ్రద్ధ, అవగాహన కల్పించడం చాలా అవసరమని అన్నారు. చెట్లను నాటి, పోషించడం ద్వారా రాబోయే తరానికి మెరుగైన పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. సండే స్కూల్ ఉపాధ్యాయులు శోభరాణి, మేరీ శిఖామణి, మార్గరెట్, సువర్ణ, సుధాకర్, సంఘం కార్యవర్గ సభ్యులు శ్యామ్ సుందర్, కిరణ్ సుహాస్, చర్చి సభ్యులు విజయ్ కుమార్, గాబ్రియేల్ రాజు, సండే స్కూల్ పిల్లలు మరియు సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మా చెరువును కాపాడండి:నిడిగిల్లు గ్రామస్తుల ఆవేదన

తాడిమర్రి జూన్ 8 సీమ వార్త

తాడిమరి మండలం నిడిగల్లు గ్రామంలో చెరువు దుహరాక్రమాణ జరిగినట్లు స్థానిక తెలుగుదేశం నాయకుడు మారినేని చంద్రశేఖర్. మాజీ సర్పంచ్ వెంకట నాయుడు మరియు గ్రామస్తులు వివరించారు,దాదాపు 40 నుంచి 50 ఎకరాల వరకు బత్తలపల్లి మండలం పశు వైద్యాధికారిగా పనిచేస్తున్న గుర్నాథ్ రెడ్డి ఈ భూమిని కొన్నారంటూ అక్కడ జెసిబి లు ట్రాక్టర్లతో పనులు ప్రారంభించాడు విషయం తెలుసుకున్న గ్రామస్తులు పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పనులునిలిపి చేయించారు,అనంతరం వారు మాట్లాడుతూ చెరువు భూములు ఎవరి సొత్తు కాదని ప్రభుత్వానికి సంబంధించిందని 1972 సంవత్సరంలో ల్యాండ్ సిల్లింగ్ వల్ల మారినేని కుటుంబ సభ్యులు ఈ భూమిని ప్రభుత్వానికి వదిలేసారన్నరు,అప్పటినుండి ఆ ప్రాంతంలో




చెరువుఉందన్నారు వర్షపు నీరు మరియు పి ఏ బిఆర్ కుడి కాలువ ద్వారానీరు ఈ ప్రాంతంలో నిల్వ ఉంటుందన్నారు ఈ భూమిని కోల్పోతే చెరువు స్థలం విస్తీర్ణం తగ్గిపోయి సాగు తాగు నీటికి అవస్థలు పడాల్సి వస్తుందని వారు తెలిపారు, కావున చెరువు భూములు కాపాడాలంటూ వారు స్థానిక ఎమ్మార్వో కు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు, ధర్మవరం ఎమ్మెల్యే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ మేరకు సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు చంద్రశేఖర్ మాజి సర్పంచి వెంకట నాయుడు మాట్లాడుతూ జిల్లా అధికారులు వెంటనే తీసుకొని చెరువులు కాపాడాలంటూ ప్రభుత్వానికి దురాక్రమణకు గురికాకుండా చూడాలన్నారు, వంద లాది ఎకరాల భూములకు నీరు అందిస్తూ, జలాలు పెరగడానికి.మూగజీవాలకు పశుపక్షాదులకు నీటి సౌకర్యం పోతుందన్నారు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకొని అన్యాక్రాంతమవుతున్న మా గ్రామ చెరువును రక్షించాలని వారు కోరారు

# టీడీపీ పార్టీ బలోపేతమే లక్ష్యం

– ధర్మవరం రూరల్ మండల నాయకులతో ప్రత్యేక సమీక్ష – క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి

ధర్మవరం రూరల్ జూన్ 08 సీమవార్త :

ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందుస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందని క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యా & ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేక



సూచనలను అనుసరించి ధర్మవరం రూరల్ మండలానికి చెందిన ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో–క్లస్టర్ ఇంచార్జ్‌లు, వార్డ్ ప్రెసిడెంట్లు, వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ ఇంచార్జ్‌లతో కలిసి ఈ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించామన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని, రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన విధులను ప్రతి ఒక్కరికీ కూలంకషంగా వివరించడం జరిగిందన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు,మండల కన్వీనర్ లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి,మాజీ మండల కన్వీనర్ గొ ట్లూరు శ్రీనివాసులు, రా0పురం శ్రీనివాసులు, తెలుగు మహిళ వెంకటలక్ష్మమ్మ,,విజయ్ చౌదరి, జంగం నరసింహులు, ఏలుకుంట్ల రమణ, పోతుకుంట రవి, దలవాయి కుళ్ళయప్ప,అదేప్ప,. మల్లేనిపల్లి చంద్ర పార్టీ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమి కోల్పోయిన రైతులకు పరిహారం కోసం జూన్ 18న బళ్లారి బంద్

బళ్లారి, జూన్ 8సీమవార్త:

కుడుతిని ప్రాంతంలో భూమి కోల్పోయిన రైతులకు సరైన పరిహారం కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 1267 రోజులుగా నిరంతర పోరాటం చేస్తున్న 'భూ బాధితుల పోరాట కమిటీ' మరియు వివిధ రైతు, కార్మిక, కన్నడ పర సంఘాలు జూన్ 18న బళ్లారి బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో 'ప్రజా పరివర్తన వేదిక' జిల్లా అధ్యక్షుడు కుడుతిని ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, భూసేకరణ ప్రక్రియలో రైతులకు తగిన పరిహారం అందడం లేదని, ఇది అన్యాయమని ఆరోపించారు.

జిల్లా కోర్టు ఎకరాకు రూ. 1.10 కోట్ల పరిహారాన్ని నిర్ణయించినప్పటికీ, పరిహారం పంపిణీలో వివక్ష చూపారని ఆయన ఆరోపించారు. భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేసే లక్ష్యంతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో, రైతు సంఘాలు, కార్మిక సంఘాలు మరియు 20కి పైగా వివిధ సంస్థల సహకారంతో స్వచ్ఛంద బళ్లారి బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో గత బీజేపీ ప్రభుత్వ హయాంలో భూసేకరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ఆరోపించిన ఆయన, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.




వర్తకులు, దుకాణ యజమానులు, వాణిజ్య సంస్థలు, వాణిజ్య మండలి (ఛాంబర్ ఆఫ్ కామర్స్), పాఠశాలలు, కళాశాలలు మరియు సినిమా థియేటర్ల యాజమాన్యాలతో సహా అన్ని వర్గాల ప్రజలు ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బంద్‌లో సుమారు 2,000 నుండి 3,000 మంది పాల్గొంటారని అంచనా వేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో బసవరాజ్, చనప్ప, కృష్ణప్ప, జంగ్లీసాబ్, బాబు, రమేష్, హుస్సేనప్ప తదితర వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సి ఐ టి యు, ఎ ఐ టి యు సి, ఎ ఐ యు టి యు సి, కర్ణాటక ప్రాంత రైతు సంఘం వంటి వివిధ రైతు, కార్మిక మరియు కన్నడ అనుకూల సంఘాల ప్రతినిధులు ఈ పోరాటానికి తమ మద్దతును ప్రకటించారు.

# తాడిపత్రి నుంచి హైదరాబాద్‌కు భార్గవ్ ప్రస్థానం

– ప్రముఖ క్రికెట్ అకాడమీ కోచ్‌గా ఎంపిక

– ఆర్డీటీకి వెయ్యి మంది క్రీడాకారులను ఇచ్చిన ద్రోణాచార్యుడికి ఘనంగా సన్మానం, వీడ్కోలు




తాడిపత్రి, మే 8 సీమ వార్త:

తాడిపత్రి ఆర్డిటి సబ్ సెంటర్ కోచ్ భార్గవ్ హైదరాబాద్‌లోని ప్రముఖ క్రికెట్ అకాడమీ కోచ్‌గా ఎంపికయ్యారు. సోమవారం సాయంత్రం ఆయనకు తాడిపత్రిలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా కోచ్ భార్గవ్ మాట్లాడుతూ చదువు అయినా ఆటలైనా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని క్రీడాకారులకు సందేశం ఇచ్చారు. కష్టంగా ఉన్న తాడిపత్రిని వదిలి పోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఆర్డిటి సంస్థ తనను బదిలీ చేసినా, కుటుంబ సమస్యల కారణంగా బదిలీపై వెళ్లలేక కోచ్ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆర్డిటీ సంస్థలో పని చేయడం తన అదృష్టమని, ఇక్కడ పని చేయడం వల్లే కోచ్‌గా పరిణితి చెందానని చెప్పారు. ఆర్డిటీ సంస్థ సహకారంతో 'కోచ్ బియాండ్ లెవెల్ వన్' కోచ్‌గా అర్హత సాధించానని, ఈ అర్హతల వల్లే హైదరాబాద్ నుండి ప్రముఖ క్రికెట్ అకాడమీలో కోచ్‌గా అవకాశం వచ్చిందని వివరించారు. క్రీడాకారులు ఎదిగే కొద్దీ కోచ్‌లు మారుతూనే ఉంటారని, తమ ఆట తీరును నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు.

**తాడిపత్రి ద్రోణాచార్యుడికి ఘన సన్మానం**

ఈ కార్యక్రమంలో తాడిపత్రి క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారుడు కందన్ పాల్గొని కోచ్ భార్గవ్‌ను 'తాడిపత్రి ద్రోణాచార్యుడు'గా అభివర్ణించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏ కోచ్ ఇన్ని మ్యాచ్‌లు ఆడించి ఉండడని కొనియాడారు. ఈ మ్యాచ్‌ల్లో పాల్గొనడం ద్వారా పదుల సంఖ్యలో క్రీడాకారులు 100 వికెట్ల మైలురాయి, వేల పరుగుల మైలురాయిని అందుకున్నారంటే కోచ్ భార్గవ్‌కు ఆటపై ప్రేమ ఏపాటిదో అర్థమవుతుందన్నారు.

ఈ సందర్భంగా స్పాట్ లైట్ అకాడమి చీఫ్ కోచ్ రమేష్, భాష్యం స్కూల్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి, నెక్స్ట్ జెన్ అకాడమి కోచ్ అష్రఫ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అబ్రహాం, హాజీ, రాజు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు. అందరూ కోచ్ భార్గవ్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.

## కెంపెగౌడ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వానం



మడకశిర జూన్ 8 సీమ వార్త

నియోజకవర్గం పరిధిలోని అమరాపురం మండలం వలస అగ్రహారంలో చేపట్టిన కెంపెగౌడ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కుంచితి ఒక్కరిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్పకు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని రొల్ల మండలం వన్నారనపల్లి గ్రామంలోని పాండురంగప్ప స్వగృహంలో అమరాపురం మండల కన్వీనర్ కృష్ణమూర్తి,ధనుంజయ, తదితరులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 13వ తేదీన వీ అగ్రహారంలో కెంపె గౌడ, విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన మిద్దె కుళ్లాయప్ప

పుట్టపర్తి, జూన్ 8(సీమవార్త బ్యూరో) :-




"చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అనే అంశంపై వైఎస్సార్సీపీ నేతలు పుట్టపర్తి నియోజకవర్గంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి హాజరైన ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్ప, శ్రీధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి, పట్టు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కుళ్లాయప్ప మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారని, రెండేళ్లలో వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ ఉపేంద్ర రెడ్డితో పాటు పలువురు వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బళ్లారిలో బ్యాంకు ఉద్యోగిని ఫాతిమా అనుమానాస్పద మృతి

బళ్లారి, జూన్ 8సీమవార్త:



నగరంలోని డీసీ క్యాంప్ రోడ్డు సమీపంలో ఉన్న ఆంద్రాల్ హల్లాలో కర్ణాటక గ్రామీణ బ్యాంకు ఉద్యోగిని హనీఫ్ ఫాతిమా మృతదేహం లభ్యం కావడం నగరంలో తీవ్ర చర్చకు దారితీసింది. నిన్న రాత్రి తన సహోద్యోగులతో కలిసి భోజనం చేసి ఇంటికి వెళ్లిన ఫాతిమా, ఈ ఉదయం అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడంతో పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారీ వర్షంలో ఆంద్రాల్ ప్రాంతానికి వంక నీటిలో ఆమె మృతదేహం ఎలా కొట్టుకువచ్చిందో అంతుచిక్కని రహస్యంగా ఉంది.

పోలీసులు ఈ కేసును అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజ్‌తో సహా పలు ఆధారాలను పరిశీలిస్తున్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చిన తర్వాత మరణానికి గల ఖచ్చితమైన కారణం తెలిసే అవకాశం ఉంది.

## ఏపీలో పాఠశాలల పునఃప్రారంభం జూన్ 12 నుంచే వేసవి సెలవులు పొడిగింపుపై విద్యాశాఖ క్లారిటీ

– సోషల్ మీడియా వదంతులు నమ్మవద్దన్న అధికారులు




తాడిపత్రి , జూన్ 8 సీమ వార్త:

ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల పునఃప్రారంభంపై విద్యాశాఖ స్పష్టత ఇచ్చింది. సామాజిక మాధ్యమాల్లో వేసవి సెలవులు పొడిగిస్తున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అధికారులు క్లారిటీ ఇచ్చారు. ముందుగా ప్రకటించిన విద్యా క్యాలెండర్ ప్రకారమే ఏపీలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు జూన్ 12, 2026 శుక్రవారం నుంచి యథావిధిగా పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు పొడిగించే ప్రతిపాదన ఏదీ లేదని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

**తెలంగాణలో మాత్రం మార్పు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 13 రెండో శనివారం, జూన్ 14 ఆదివారం రావడంతో అక్కడ పాఠశాలల ప్రారంభ తేదీని జూన్ 15, 2026కు మార్చారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎలాంటి మార్పు లేదని, జూన్ 12 నుంచే అన్ని పాఠశాలలు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విద్యాశాఖ సూచించింది. అధికారిక ప్రకటన మాత్రమే విశ్వసించాలని కోరింది.

## దర్జాగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- స్పందనలో జనసేన నేత ఫిర్యాదు

టి సుండుపల్లె జూన్ 8 సీమ వార్త




భూ ఆక్రమణ తొలగించాలని స్పందనలో ఫిర్యాదు చేసినట్లు జనసేన నాయకుడు రామా శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కడప కలెక్టరేట్ లో సర్వే నంబరు 29/1 లో జరిగిన ఆక్రమాలు తొలగించాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.మండల కేంద్రానికి సమీపంలోని రాయవరం వెళ్లే రహదారిలో నక్కల నారవ లో సుమారు ఒక ఎకరా చెరువుకు సంబంధించిన ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వంలో మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించినట్లు తెలిపారు.భూమిని ఆక్రమించుకొని చుట్టూ కంచి వేసుకొని దర్జాగా చెట్లు నాటుకున్నట్లు తెలిపారు.గతంలో ఆక్రమాలు తొలగించాలని స్థానికుల ఫిర్యాదుతో అధికారులు అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించారని అన్నారు.అయితే రాజకీయ అండదండలు ఉండడంతో ఆక్రమణల జోలికి అధికారులు వెళ్లడం లేదని అన్నారు.వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలం కాపాడాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవాలని అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు జనసేన నాయకుడు రామా శ్రీనివాస్ తెలిపారు.

## పెన్నా లో పగలే....శ్యాండ్ కు బ్యాండ్..!!

-మొదటిపేజీ తరువాయి

సరిగా బుక్స్ లేవని, అలాగే ఇంజన్ కి, ట్రాలీ కి ఆటాచ్ మెంట్ లేవని అదేవిధంగావాటికి ఇన్సూరెన్స్ కూడా సరిగా లేవని తెలుస్తున్నది.డ్రైవర్ల గా మైనర్ పిల్లలు కొనసాగుతున్నారని వారు కూడా ఒక చేతిలో సెల్ ఫోన్ మాట్లాడుతూ మరొక చేతిలో స్టీరింగ్ పట్టుకొని డ్రైవింగ్ చేస్తున్నారని అంటున్నారు పలు గ్రామాల ప్రజలు. ఇది ఇలా ఉండగా గేర్ వేసే టప్పుడు స్టీరింగ్ వదిలేసి గేర్ వేయడము మరియు హారన్ కొట్టేటప్పుడు కూడా స్టీరింగ్ వదిలేస్తున్నారని అంటున్నారు. ఇంకో రహస్యం ఏమంటే ఏ ట్రాక్టర్ కి ఎలాంటి అనుమతులు లేవని అధికారులకు తెలిసిన వాటిపై ఏ మాత్రం కూడా కేసులు మాత్రం నమోదు చేయడము లేదని సంబందిత అధికారులు పై పెన్నా నది పరివాహక ప్రాంతలా ప్రజలు చాలా విమర్శిస్తున్నారు. ఇక్కడి నుండి కదిరి సమీపములోని ఓడిసీ, మహమ్మద్ బాద్, యన్ యస్ గేట్, సీకే పల్లి, న్యామద్దల, గుట్టురు, మడకశిర, మరియు పావగడ, దొమ్మతమర్రి, నాగలమడక, ఇలా తదితర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తు లక్షలాది రూపాయలు దొచేస్తుంటే మరి సంబంధించిన అధికారులు మాత్రం పట్టుకుని వదిలేస్తుంటే ట్రాక్టర్లు కట్టుకున్నోడు మాత్రం సంపాధించుకుంటున్నారు అని పలువురు జ్యోతిష్యం చెపుతున్నారు. కలిపి, భూధిపల్లి, చెరుకూరు, పెద్దమంతురు, రొప్పాలా, పీ. కొత్తపల్లి, దందేపల్లి, చిన్నమంతూరు, యల్. తిమ్మాపురం, కల్లుకుంట, నల్లూరు, రొద్దం, కందకుర్ల పల్లి, రొద్ధకం పల్లి, నారనాగేపల్లి, యమ్. కొత్తపల్లి, పెద్దక?డిపల్లి, తదితర గ్రామాల్లో పది నుంచి పదహైదు మరియు ఇరవై వరకు ట్రాక్టర్లు ఇసుకను తోడేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ నాల్గు, నుండి ఐదు ట్రిప్పులు ఇసుకను తోడేస్తున్నారని అంటే రోజుకు వందల లోడ్లు ఇసుకను అమ్మేస్తున్నారని పరివాహక రైతులు మండి పడుతున్నారు.పెన్నానది పరివాహక ప్రాంతాల్లో వందలాది మంది ఆ నదిని నమ్ముకొని ఫిల్టర్ బోర్లు వేసుకొని పూల మొక్కలు, పాడి పశువులు పశుగ్రాసం, తరకారి, ఆకు కూరలు పంటలు, ఇలాంటి వాటితో కుటుంబాన్ని పోషించు కొంటూ పిల్లలను చదివించు కొంటున్నామని ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక చెరువు ఆసరా లేని కొన్ని గ్రామాలు పెన్నానది లోను, వ్యవసాయ పొలములోనూ బోర్లు వేసుకొని వ్యవసాయము చేస్తున్నామనీ ఈ అక్రమ ఇసుక రవాణా నుండి భూగర్భ జలాలు ఎండి పోయి వేలాది బోర్లు కూడా ఎండిపోతున్నాయని మండల అన్న దాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చెరుకూరు, యల్.తిమ్మాపురం, చిన్నమంతూరు, దందేపల్లి, కల్లుకుంట, నల్లూరు, ఈ గ్రామాలనుండి ప్రతి రోజు కర్ణాటక పావగడ, మరియు పావగడ పరిసరి గ్రామాల్లో కి విచ్చలి విడిగా వందలాది ట్రాక్టర్లు ఇసుక తరిలి పోతున్నది అని అంటున్నారు.పెద్దమంతూర్, భూధిపల్లి, రొప్పాలా, కొత్తపల్లి, గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు మడకశిర, పెనుకొండ, సోమందేపల్లి, ఓడీసీ, యన్ యస్ గేట్, సీకే. పల్లి, గుట్టురు, గోరంట్ల, పాలసముద్రం, కోడూరు తధితర చోట్లకు ఇసుక అక్రమ రవాణా భారీ ఎత్తున జరుగు తున్నట్లు పలు గ్రామాలకు చెందిన ప్రజలు చెబుతున్నారు.పెద్దక?డిపల్లి, కుర్లపల్లి, రొద్దం కు చెందిన ట్రాక్టర్లు మరియు నారనాగేపల్లి,యమ్. కొత్తపల్లి, గౌరాజుపల్లి, తదితర గ్రామాలకు చెందిన ట్రాక్టర్లుకర్ణాటక తిరుమణి,నాగలమాడక, పావగడ మరియు తదితర చోట్లకు తరిలి పోతున్నదని యువత చెపుతున్నది. ప్రభుత్వం ఇసుకను అక్రమ రవాణా చేసి పెన్నానదిని లూటీ చేయమని చెప్పలేదని యువత అంటున్నది.కానీ ప్రభుత్వం స్థానికంగా అభివృద్ధి కి, ఇల్లు నిర్మాణం కొరకు, రైతు పొలాలకుతోలుకోండి అని చెప్పింది ఇలా ఉన్న రైతులు నష్టపోయేలా తోలుకోమని చెప్పలేదని పలు గ్రామస్థులు అంటున్నారు. మరీ అధికారులు కూడా వీరి నుండి తలనప్పిగా మారినట్లు తెలుస్తున్నది. మరీ ఇప్పటికయినా ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టక పోతే మండల వ్యాప్తంగా చాలా నమ్మకము పోయే పరిస్థితి ఉంటుందని మండల ప్రజలు అంటున్నారు. మండల సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున కట్టడి చేయాలని మండల ప్రజలు, పెన్నా నది పరీవాహక ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## .....రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

**.... ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యచరణ.**

**....అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**



**గార్లదిన్నె (అనంతపురం), జూన్ 08 సీమ వార్త** వ్యవసాయ సహకార సంఘాల బలోపేతం, రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సోమవారం గార్లదిన్నె మండలంలోని జంబులదిన్నె పీఏసిఎస్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డితో కలిసి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సోదరులతో ఎంపీ మాట్లాడి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజన ద్వారా అనంతపురం జిల్లా వ్యవసాయ రంగానికి గణనీయమైన మేలు చేకూరనున్న విషయాన్ని వివరించారు. రైతులపై భారం తగ్గించేందుకు యూరియా, డీఏపీ ఎరువులపై కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని, యాప్ ద్వారా ఎరువుల లభ్యత వివరాలను తెలుసుకోవాలని ఎంపీ సూచించారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనంతపురం జిల్లాను, ఆంధ్రప్రదేశ్ను "ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా"గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. జిల్లాలో సాగునీటి కాలువల విస్తరణ, ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం, అనంతపురం జిల్లా ప్రత్యేకతను దేశ ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించడం, తాడిపత్రి నుంచి గల్ఫ్ దేశాలకు అరటి ఎగుమతులు, జిల్లాలో కోల్డ్ స్టోరేజ్ల ఏర్పాటు, త్వరలో కార్గో ఎయిర్పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రైతాంగానికి మరింత బలం చేకూర్చే దిశగా కృషి చేస్తున్నామన్నారు. విశాఖపట్నాన్ని రైల్వే జోన్గా అభివృద్ధి చేయడం వంటి కీలక నిర్ణయాలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాత సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం... రైతు అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలం నరసానాయుడు, పాండు రంగనాయకులు, గేట్ కృష్ణారెడ్డి, నీటి సంఘాల అధ్యక్షులు శేఖర్, ఏపీసిఓబి బ్యాంకు జిల్లా అధికారులు, గార్లదిన్నె మండల నాయకులు, రైతు సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో వ్యాధి రహిత జీవితం సాధ్యం: ఆశాలత

బళ్లారి, జూన్8 సీమవార్త:

సనాతన ఋషి సంప్రదాయం మానవాళికి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి యోగా అని, జీవితంలో యోగా, ప్రకృతి వైద్యాలను అనుసరించడం ద్వారా వ్యాధి రహిత జీవితాన్ని గడపడం సాధ్యమవుతుందని జిల్లా గ్యారంటీ పథకాల అమలు ప్రాధికార సంస్థ ఉపాధ్యక్షురాలు ఆశాలత సోమప్ప అన్నారు.

విజయనగర కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నందిహళ్లి పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్లో హరపనహళ్లి జననీ యోగా మరియు ప్రకృతి వైద్య ఆసుపత్రి, పరిశోధనా కేంద్రం సోమవారం నిర్వహించిన ఉచిత యోగా, ప్రకృతి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ రోజు మనం యోగా, ప్రకృతి జీవనం యొక్క ప్రాముఖ్యతను మరచిపోయాము. కానీ పాశ్చాత్యులు దీనిని అనుసరిస్తున్నారు. అందుకే యోగా ఈ రోజు ప్రపంచవ్యాప్త గుర్తింపును పొందుతూ, ప్రతిచోటా ప్రాచుర్యం పొందుతోంది. మన ఒత్తిడితో కూడిన జీవితాలలో మనం మేల్కొని, రోజుకు కనీసం ఒక గంట యోగా, ధ్యానానికి కేటాయించాలి, అని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ హెచ్. తిప్పేస్వామి మాట్లాడుతూ, భారతదేశం జ్ఞాన వారసత్వానికి ప్రసిద్ధి చెందిన దేశమని అన్నారు. చరక, సుశ్రుత వంటి గొప్ప యోగులు ఆయుర్వేద వైద్య శాస్త్రాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని ఆయన తెలిపారు. అయితే, ప్రకృతి వైద్యం అంటే మన ఆరోగ్యాన్ని అర్థం చేసుకోవడం, మన జీవనశైలిని మార్చుకోవడం అని



ఆయన అన్నారు. మంచి ఆహారం, వ్యాయామం, మంచి అలవాట్లతో కూడిన క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని పాటించడం ద్వారా మనం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన అన్నారు.

పాశ్చాత్య జీవనశైలిని అవలంబించిన భారతదేశంలో జీవనశైలి వ్యాధులు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయని ఆసుపత్రి డైరెక్టర్ మరియు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ పడేకల్ అన్నారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రకృతి మనకు ఇచ్చిన ఎన్నో విషయాలను మనం మరచిపోయామని ఆయన తెలిపారు. మందులు లేకుండా మన జీవనశైలిని మార్చడం ద్వారా, ప్రకృతి వైద్యం మనం మరచిపోయిన విషయాలను గుర్తు చేస్తోందని ఆయన అన్నారు. దీనిపై సమాజంలో ఎక్కువ అవగాహన ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని ఆయన చెప్పారు. మంచి ఆహారం తీసుకోవడంతో పాటు, యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటి పద్ధతులను పాటించడం ద్వారా జీవనశైలి వ్యాధులను నివారించవచ్చని ఆయన తెలిపారు. అత్యవసర మరియు శస్త్రచికిత్స చికిత్సలు మినహా, ఈ ఔషధరహిత వైద్య విధానంలో అన్ని వ్యాధులకు చికిత్స ఉందని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన అన్నారు. భారతీయ ఆహారం, జీవనశైలి, ఆచారాలు మరియు ఆలోచనలు మానసిక, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయి. మనస్సు మరియు శరీరం మధ్య సమతుల్యతను కాపాడుకోవడమే మంచి ఆరోగ్యానికి రహస్యమని ఆధునిక శాస్త్రం కూడా అంగీకరిస్తుందని ఆయన అన్నారు.

యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ శశిధర్ కెల్లూర్ మాట్లాడుతూ, తక్షణ ఉపశమనం అందించే అల్లోపతి మందుల దుష్ప్రభావాల కారణంగా, ప్రజలు ఇప్పుడు సరసమైన మరియు సహజమైన చికిత్సా విధానమైన ప్రకృతి వైద్యం వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. జనని హాస్పిటల్ ఇప్పుడు మధ్య కర్ణాటకలో అత్యుత్తమ ప్రకృతి వైద్య సదుపాయాన్ని అందించిందని, ఈ ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జనని గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పబ్లిక్ రిలేషన్స్ హెడ్ ఉదయశంకర్ భట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్ అసిస్టెంట్ స్పోర్ట్స్ డైరెక్టర్ శివరామప్ప రాగి, స్పోర్ట్స్ అసిస్టెంట్ పాపయ్య కనివెహళ్లి పాల్గొన్నారు. డాక్టర్ మల్లయ్య ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా పాల్గొన్నారు.

# "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు"

# - పుట్టపర్తిలో వైఎస్సార్సీపీ రౌండ్ టేబుల్

- హామీల అమలులో పూర్తి విఫలం -- కూటమి వైఫల్యం బట్టబయలు..
- ధరలు పెరిగాయి, అభివృద్ధి లేదు -- కూటమిపై మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట ఫైర్

పుట్టపర్తి, జూన్ 8(సీమవార్త బ్యూరో):-

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా పుట్టపర్తి వైఎస్సార్సీపీ కార్యాలయంలో సోమవారం "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నియోజకవర్గ అబ్జర్వర్ ఉపేంద్ర రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుళ్లాయప్పతో పాటు మేధావులు, ప్రజాసంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు, గత రెండేళ్ల పాలన తీరుపై సుదీర్ఘంగా చర్చించారు.






**హామీల అమలులో వైఫల్యం :**

సూపర్ సిక్స్ సహా ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు కాలేదని నేతలు ఆరోపించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేశారని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. పుట్టపర్తిలో మౌలిక సదుపాయాల పనులు సైతం జాప్యం అవుతున్నాయని పేర్కొన్నారు.

**గడపగడపకు వెళతాం :**

ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు వెళ్లి ప్రజల్లోకి తీసుకెళ్తామని శ్రీధర్ రెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, వైఎస్సార్సీపీ కార్యకర్తలు ప్రజల పక్షాన నిలబడి పోరాడతారని స్పష్టం చేశారు. ప్రజలకు నిజాలు తెలియజేస్తే రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు వస్తుందని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# నాటి చీకట్లకు నేడు వెలుగులు..!!





-మొదటిపేజీ తరువాయి

ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2018లో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఈ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు మధ్యలో నిలిచిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక చొరవ తీసుకుని ఈ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఇకపై కాలనీల ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని, టిడ్కో గృహాలతో పాటు పరిసర ప్రాంతాలకు కూడా ఈ కేంద్రం ద్వారా విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ ఉపకేంద్రం ద్వారా దాదాపు 7,500 మంది వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఇందులో వైఎస్సార్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఎల్-1, ఎల్-2 కాలనీలు, గొల్లవాండ్లపల్లి గ్రామ ప్రజలు లబ్ధి పొందనున్నారని తెలిపారు. అదేవిధంగా 600 మంది వ్యవసాయ వినియోగదారులు, 6,900 మంది గృహ మరియు వాణిజ్య వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ ఉపకేంద్రంలో భాగంగా 33 కె.వి ఫీడర్ 2.5 కిలోమీటర్ల మేర ఏర్పాటు చేయడంతో పాటు నాలుగు 11 కె.వి ఫీడర్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఇందిరమ్మ కాలనీ, టిడ్కో కాలనీ, రేగాటిపల్లి-ఎల్1, ఎల్2 కాలనీలు, గొల్లవాండ్లపల్లి వ్యవసాయ ప్రాంతాలకు 24 గంటల విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీని ద్వారా చెన్నకేశవాపురం సబ్స్టేషన్పై ఉండే విద్యుత్ భారం కూడా తగ్గుతుందని చెప్పారు. గతంలో రైతులు రాత్రివేళ విద్యుత్ కోసం ఎదురుచూసే పరిస్థితులు ఉండేవని, విద్యుత్ లేక అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ వంటి పథకాల ద్వారా రైతులు, సామాన్య ప్రజలు విద్యుత్ వినియోగదారుల నుంచి విద్యుత్ ఉత్పత్తిదారులుగా మారే అవకాశాన్ని పొందుతున్నారని తెలిపారు. ఇళ్లపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ సబ్సిడీలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. మిగిలిన విద్యుత్ను డిస్కంలకు విక్రయించి అదనపు ఆదాయం పొందే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ధర్మవరం పట్టణంలో విద్యుత్, మంచినీటి సమస్యల పరిష్కారానికి రూ.110 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఇప్పటికే మొదటి దశలో రూ.4 కోట్లు మంజూరయ్యాయని, దశలవారీగా పనులు చేపట్టి పట్టణాన్ని విద్యుత్ సమస్యలు లేని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన మంత్రి, గత ఐదేళ్లలో అభివృద్ధి కంటే ప్రచారానికే ప్రాధాన్యం ఇచ్చారని, ప్రజా సమస్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధిని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని తెలిపారు.జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సబ్స్టేషన్ ఏర్పాటు వల్ల 7,500 మంది వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందని, రైతులు, గృహ వినియోగదారులు, టిడ్కో గృహాల లబ్ధిదారులు విద్యుత్ సమస్యల నుంచి ఉపశమనం పొందుతారని అన్నారు. అభివృద్ధి చేసే నాయకులను ప్రజలు ప్రోత్సహించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంత్రి సత్యకుమార్ యాదవ్ కోట్లాది రూపాయలు ప్రజలకు అందించడం, వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాలు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏస్.ఈ. మోసెస్, ఈ.ఈ.ఆపరేషన్. శివ రాములు, ఈ.ఈ.కన్స్ట్రక్షన్ శ్రీధర్, ఏ.ఈ. నాగభూషణ, సిబ్బంది, కూటమి నాయకులు, ఓబులేషు, శ్యామ్, చంద్ర, సతీశ్, రాజారెడ్డి, డోలా రాజారెడ్డి, అనిల్, మహేష్, జమీర్, రమేష్, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.